క్లుప్తంగా

భవానీ దీక్షలు చేపట్టిన భక్తులు



భవానీ మాల ధరించిన భక్తులు

కొయ్యలగూడెం: ఆశ్వీజ మాసం ప్రారంభం రావడంతో శుక్రవారం నుంచి భవానీ దీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక శ్రీ చక్ర సహిత కనకదుర్గమ్మ ఆలయం వద్ద దిప్పకాయలపాడు గ్రామానికి చెందిన భక్తులు భవానీ మాల ధరించి పూలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి శరణు ఘోష చేస్తూ కన్నాపురం రోడ్డులో భవానీలు ఆధ్యాత్మిక ర్యాలీ నిర్వహించారు.

సీఎంఆర్ఎఫ్ సాయం అందజేత



సురేష్‌కు ఎల్‌వోసీ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే

పోలవరం రూరల్: అనారోగ్యంతో బాధపడుతోన్న పోలవరం గ్రామానికి చెందిన బరకాని సురేష్ కుమారుడు సోహాన్ సాయి ఈశ్వర్ వైద్యానికి రూ.1.50 లక్షలు సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీ పత్రాన్ని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శుక్రవారం అందజేశారు. ఎమ్మెల్యే బాలరాజు ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫార్సు చేయడంతో ఈశ్వర్ వైద్యశానికి ఎల్‌వోసీ పత్రం వచ్చింది. సొసైటీ అధ్యక్షుడు సుంకర అంజిబాబు, మండల జేసీఎస్ కన్వీనర్ సాయిరామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు పాడుం శ్యాం, గంధం రాజు తదితరులు పాల్గొన్నారు.

సెపక్ తక్రా పోటీలకు రామసింగవరం విద్యార్థినులు

ద్వారకాతిరుమల: తూర్పుగోదావరి జిల్లా దొమ్మేరు హైస్కూల్లో ఈనెల 11న జరిగిన ఎస్‌జీఎఫ్ఐ సెలక్షన్స్‌లో ద్వారకాతిరుమల మండలం రామసింగవరం జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు సెపక్ తక్రా ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచారు. అండర్-14 విభాగంలో టి.గీతా మాధురి, జి.ధనుష్య నేత్ర, అండర్-17 విభాగంలో పి.బాలభవ్యశ్రీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని ప్రధానోపాధ్యాయుడు కె.జయ శుభాకర్ తెలిపారు. వీరిని హెచ్‌ఎం, ఎస్ఎంసీ చైర్మన్ బి.రమేష్, సర్పంచ్ ఆకురాతి దానేశ్వరరావు, ఉప సర్పంచ్ ఉప్పల మునేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రసాద్ అభినందించారు.

తాడువాయి విద్యార్థుల ప్రతిభ

జంగారెడ్డిగూడెం రూరల్: రాష్ట్రస్థాయి పుట్‌బాల్ పోటీలకు జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌వీఎల్ నరసమాంబ తెలిపారు. వీరిని, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎస్ విజయ శాంతిని హెచ్‌ఎం, సర్పంచ్ యరమాల సత్యవతి, పేరేంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు హైస్కూల్‌లో శుక్రవారం అభినందించారు. దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గేమ్స్ అండర్ -14, -17 జిల్లా స్థాయి బాలుర పుట్‌బాల్ పోటీల్లో తాడువాయి హైస్కూల్ విద్యార్థులు టి.శంకర శ్రీనివాస గుప్తా, వై.జాన్ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

జంగారెడ్డిగూడెం: సబ్‌స్టేషన్ మరమ్మతులు, హెటీ లైన్ల నిర్వహణ నిమిత్తం జంగారెడ్డిగూడెం పట్టణ, మండలం, జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల పరిధిలోని సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 7 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఈఈ పి.రాధాకృష్ణ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

గుడ్డు దినోత్సవం

కొయ్యలగూడెం: అంతర్జాతీయ కోడి గుడ్డు దినోత్సవం సందర్భంగా శుక్రవారం కొయ్యలగూడెం ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో గుడ్డు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీఓ యూఎస్ స్వర్ణకుమారి, సూపర్‌వైజర్ ఎం.వెంకటాయమ్మల ఆధ్వర్యంలో రోజూ గుడ్డును తినడం వల్ల చేకూరే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. రోజూ గుడ్డు తినడం వల్ల ఆరోగ్యంగా ఉండండంటూ ఎంఈఓ జె.సురేష్ బాబు, డాక్టర్ ఎస్తేరు రాణి, ఈవోపీఆర్‌డీ సతీష్ తదితరులు చేతితో గుడ్డులను పట్టుకొని ప్రదర్శించారు.

ఎస్ఈబీ దాడులు

చింతలపూడి: స్థానిక ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో శుక్రవారం దాడులు నిర్వహించారు. మండలంలోని నాగిరెడ్డిగూడెంలో భూక్యా కృష్ణవేణి అనే మహిళ వద్ద ఎన్‌డీపీ మద్యాన్ని గుర్తించి, ఆమెపై కేసు నమోదు చేశామని ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ సాయి స్వరూప్ తెలిపారు. రూ.5 వేలు విలువ చేసే తెలంగాణ మద్యం సీసాలు 20 స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.

పూర్వ విద్యార్థుల వితరణ

ద్వారకాతిరుమల: పంగిడిగూడెం హైస్కూల్‌కు చెందిన 1998-1999 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలలో చదువుతోన్న విద్యార్థుల కోసం 100 స్టీల్ కంచాలను శుక్రవారం అందజేశారు.

ఆరోగ్య సురక్షతో నాణ్యమైన వైద్య సేవలు

ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

బుట్టాయగూడెం: నాణ్యమైన వైద్య సేవలు ప్రతి ఒక్కరికీ అందాలనే సంకల్పంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుట్టాయగూడెం మండలం జైనవారిగూడెంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వైద్యం పేదలకు అందించాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో జగనన్న సురక్ష అమలు చేస్తున్నారని తెలిపారు. జగన్నన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బాలరాజు కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, సొసైటీ అధ్యక్షులు ఆరేటి సత్యనారాయణ, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ మేరీ కేథరిన్, ఈఓపీఆర్‌డీ ఎం శ్రీహరి, సీతప్పగూడెం సర్పంచ్ సరియం లక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు సోదెం సుధాకర్ పాల్గొన్నారు.

వైద్య రంగానికి పెద్దపీట

కామవరపుకోట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు కూడా కార్పొరేట్ వైద్యం అందించే లక్ష్యంతో వైద్య రంగానికి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. శుక్రవారం కామవరపుకోట మండలం తాడిచర్ల గ్రామంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 8,480 కోట్లతో 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తుండగా, ఇప్పటికే ఐదు కాలేజీలు ప్రారంభమయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజు, ఎంపీడీఓ కె.శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు మిడతా రమేష్ బాబు, నానాది సాగర్, మండల వైద్యాధికారి రమేష్, సచివాలయ కన్వీనర్ కొప్పుల పండు, మిడత మారయ్య, ఇమ్మడి రాంబాబు, గుడెల్లి జోజి, నల్లూరు ప్రభాకర్ రావు, బొట్ల లక్ష్మణ్, షేక్ మీరా సాహెబ్ పాల్గొన్నారు

పేదల ఆరోగ్యానికి భరోసా

ద్వారకాతిరుమల: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజారోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడులో శుక్రవారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటింటికి వైద్యాన్ని తీసుకొచ్చారని తలారి చెప్పారు. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, గ్రామ సర్పంచ్ లక్కాబత్తుల సిద్ధిరాజు, ఎంపీటీసీ అల్లాడ హరేరామకృష్ణ, మద్దిపాటి చిన్నసోమేశ్వరరావు, దిర్సిపాం అన్నవరం, చిట్టిబొమ్మ ప్రసాద్, మానుకొండ రాంబాబు, డీజే రాజు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, మానుకొండ సుబ్బారావు, గుర్రాల లక్ష్మణ్, ద్వారకాతిరుమల పీహెచ్‌సీ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులున్నారు.



బుట్టాయగూడెం : జైనవారిగూడెంలో మందులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



కామవరపుకోట: తాడిచర్లలో మెడికల్ రిపోర్టు అందిస్తున్న ఎలీజా



ద్వారకాతిరుమల : దొరసానిపాడులో కిట్ అందిస్తున్న వెంకట్రావు

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జంగారెడ్డిగూడెం రూరల్: మైసన్నగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి మాట్లాడుతూ సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా జీవించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సింగుదాసి హైమావతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు, వైస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, పార్టీ నాయకులు కఠారి సీతారాంబాబు, వల్లూరి శ్రీకాంత్, పిల్లి రామకృష్ణ, మల్నీడి బాబి, జుజ్జూరి సత్యనారాయణ, పొడుదోలు రమేష్, సింగుదాసి రాము, చీమల మురళి, తహసీల్దార్ స్లీవ జోజి, ఎంపీడీఓ కె.విజయ్ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

కుక్కునూరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారని సర్పంచ్ రావు మీనా, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు పేర్కొన్నారు. కుక్కునూరు పంచాయతీ నల్లకుంటలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. నాయకులు రావు వినోద్, మాదిరాజు వెంకన్నబాబు, షేక్ సలీం, తహసీల్దార్ డీఎల్ ప్రమద్వర తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

లింగపాలెం: ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ ఇనుగంటి రాజేష్ బాబు అన్నారు. ములగలంపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రజలకు వరమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంఈఓ రామారావు, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మండల కొఠారి మోహన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం సుమన్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత

చింతలపూడి : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత ఏర్పడుతుందని ఎంపీడీఓ మురళీ కృష్ణ అన్నారు. ఉర్లగూడెం గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ కె.యువరాజు అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి, ఎంపీటీసీ మల్లేశ్వరరావు, ఎంఈఓ-2 కిరణ్ బాబు పాల్గొన్నారు.

పరింపూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష

కొయ్యలగూడెం: పరింపూడి సచివాలయం-1లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం సర్పంచ్ ముప్పి డి విజయ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ ఎస్తేరు రాణి నేతృత్వంలోని వైద్యులు ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఎంపీపీ గంజిమాల రామారావు, పుడ్ కమిషన్ నెంబర్ గంజిమాల దేవి, ఎంపీడీఓ ఆర్ బేబీ శ్రీలక్ష్మి, మత్స్యశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ గుబ్బాలు, టౌన్ కన్వీనర్ సంకుకొండ, ఎంపీటీసీలు గంటా శ్రీనివాస్, గంటసాల సీనమ్మ, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సీహె చ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

తిరుమలదేవి పేటలో..

టి.నరసాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందుతుందని తహసీల్దార్ జేవీ సుబ్బారావు అన్నారు. తిరుమలదేవి పేట సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ మహమ్మద్ రజా ఉల్లా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.ఉషారాణి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీను రాజు, ఈవోపీఆర్‌డీ ఎంవీఎస్ రామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం

పోలవరం రూరల్: ప్రగడపల్లి పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు మురళీకృష్ణ, రేణుక రోగులకు వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని చెప్పారు. సర్పంచ్ కలుం బాపిరాజు, ఎంపీటీసీ దాపర్తి మోహన్‌రావు, ఎంపీడీఓ జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ కాంతులు

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి ఇంటింటా సంక్షేమ కాంతులు వెల్లివిరుస్తున్నాయని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండం అంకన్నగూడెంలో శుక్రవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాల వివరాలను లబ్ధిదారులకు వివరించారు. పలువురు ప్రజలు తమ సమస్యలు చెప్పడంతో వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన కొనసాగిస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిగా గెలిపించాలని బాలరాజు ప్రజలను కోరారు. గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం భవనాలను ఎమ్మెల్యే బాలరాజు ప్రారంభించారు. జెడ్పీటీసీ మల్లం వసంతరావు, ఎంపీపీ కోర్స పోసమ్మ, సర్పంచ్ పైదా ముత్యాలమ్మ, పార్టీ మండల కన్వీనర్ చందా ప్రసాద్, వైస్ఎంపీపీ సోమగాని శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు బోదా శ్రీనివాసరెడ్డి, ఘంటశాల గాంధీ, జేసీఎస్ మండల కన్వీనర్ వనమా రామకృష్ణ, నాయకులు బూరుగు ప్రేమ్‌కుమార్, సున్నం వరలక్ష్మి, మొడియం వెంకటలక్ష్మి, దాసరి వరప్రసాద్, మడివి రాముడు, పైదా వెంకటేశ్వరరావు, షామిల్ బాషా, నషిమ్, జంగా గణపతి, ఎంపీడీఓ కృష్ణ ప్రసాద్, తహసీల్దార్ సుందర్ సింగ్, సీఐ బి.వెంకటేశ్వరరావు, ఎస్సై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



అంకన్నగూడెంలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

కామవరపుకోట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. కామవరపుకోటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాబార్డు నిధులు రూ.2.48 కోట్లతో మౌలిక వసతులు కల్పించారు. ఈ స్కూల్లో నిర్మాణం పూర్తయిన 12 అదనపు తరగతి గదులను, భోజన శాలను, స్థానిక జంగా నుంచి కొండగూడెం కాలనీ వరకు రూ.20 లక్షల గ్రామ సచివాలయ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు, కొత్తూరులోని హిందూ స్మశాన వాటికకు రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎలీజా శుక్రవారం ప్రారంభించారు. పాఠశాలలో రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీల్లో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓలు డి.సుబ్బారావు, చిన్నం ప్రశాంత్ కుమార్, నాబార్డ్ డీఈ ఎ.కోటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ పండు జగదీష్, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు రామకృష్ణ, ఎంపీటీసీ మేడంకి పద్మ, వెత్రి శ్రీను, షేక్ మేరా సాహెబ్, నల్లూరి ప్రభాకర్ రావు, ఉద్దండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



హైస్కూల్లో అదనపు గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

జంగారెడ్డిగూడెం రూరల్: గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. తిరుమలాపురంలో రూ.కోటీ 20 లక్షల తో చేపట్టే రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. సర్పంచ్ కనుపర్తి శ్రీనివాస్, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ వేముల రత్నకుమారి, సొసైటీ చైర్మన్ రాజులపాటి అన్నవరం, పార్టీ నాయకులు పడమటి గిరిబాబు, గురజాల పార్థసారధి, కఠారి సీతారాంబాబు, కేఎల్ఎన్ ధనకుమార్, గంజి వినోద్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పేదలకు చేరాలి



మాట్లాడుతున్న ఎంపీపీ రాంబాబు నాయక్

చింతలపూడి: సంక్షేమ పథకాల అమలు వివరాలు ప్రజాప్రతినిధులకు తప్పనిసరిగా తెలియజేయాలని ఎంపీపీ బి.రాంబాబు నాయక్ అధికారులను కోరారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన చింతలపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ అధ్యక్షత వహించి మాట్లాడారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించాలన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా పథకాలను అమలు చేస్తున్నారని జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి తెలిపారు. మండలంలోని సాగునీటి చెరువులు ఆక్రమణకు గురయ్యాయని ఎంపీటీసీ సభ్యులు చెప్పడంతో సర్వే చేయించి, ఆక్రమణలు తొలగిస్తామని తహసీల్దార్ కృష్ణ జ్యోతి సమాధానమిచ్చారు. సున్నావడ్డీ, ఈకేవైసీ 98 శాతం పూర్తయిందని ఏఓ మీనాకుమారి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులపై ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. ఉద్యాన శాఖలో అమలు చేస్తోన్న రాయితీలను ఉద్యానాధికారి వివరించారు. వివిధ శాఖల పనితీరుపై సమీక్షించారు. సమావేశంలో ఎంపీడీఓ మురళీకృష్ణ, వైస్ ఎంపీపీ కిషోర్ పాల్గొన్నారు.

నూకాలమ్మవారికి వెండి సమర్పణ

జంగారెడ్డిగూడెం: స్థానిక నూకాలమ్మవారికి వెండి చీర నిమిత్తం భోగపల్లి రాఘవయ్య జ్ఞాపకార్థం ఆయన కుటుంబీకులు వెంకట రమణ, గణేషులు కేజీ వెండి శుక్రవారం అందజేశారని ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ తెలిపారు. ఉదయం ఆలయంలో విశేష పూజలు నిర్వహించామన్నారు.

మంచినీటి బోర్ల పనులు ప్రారంభం



బోరు పనులను ప్రారంభించిన జెడ్పీటీసీ బాబ్జి

జంగారెడ్డిగూడెం రూరల్: జంగారెడ్డిగూడెం మండలం ఆర్అండ్ఆర్ కాలనీలోని నిర్వాసిత గ్రామాలైన పోలవరం, శ్రీరామపురం, జగన్నాథపురంలో జిల్లా పరిషత్ నిధులు రూ.7.50 లక్షలతో మూడు మంచినీటి బోర్ల ఏర్పాటు పనులను జెడ్పీటీసీ బాబ్జి ప్రారంభించారు. తాగునీటి పథకాలకు ప్రభుత్వం రూ.కోట్లు కేటాయిస్తోందని బాబ్జి చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ యరమాల సత్యవతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు, వైఎస్ ఎంపీపీ నరెడ్ల బుజ్జిబాబు, వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ వింగ్ జిల్లా సెక్రటరీ కఠారి సీతారాంబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు సత్రం ప్రసాద్, మల్నీడి బాబి, కనపర్తి రాజేష్, బద్దే ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్రం లక్ష్మణరావు, తహసీల్దార్ స్లీవజోజి, ఎంపీడీఓ కె.విజయ్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం: యువతిపై దాడిచేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై వై.మంగయ్య తెలిపారు. ఉప్పలమెట్టకు చెందిన యువతి ఈనెల 12న సాయంత్రం కిరాణా సరుకులు తీసుకుని ఇంటికి వెళుతున్న సమయంలో మద్యం సేవించిన బత్తుల శ్రీను అనే వ్యక్తి దాడి చేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి ఆమెను రక్షించారన్నారు. యువతి శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఏఎస్సై తెలిపారు.